# ఆకలి




ఓ. యల్. యన్. శాస్త్రి

రావ్ డైనింగు టేబుల్ దగ్గర కూర్చున్నాడు

పిల్లలు తల్లిమీదకోప్పడుతున్నారు గోంగూర, కొత్తిమీర కారాల కారం తినలేమని అలాంటి పచ్చళ్ళు చెయ్యొద్దనీను రావ్ వాటికేసి చూశాడు ఆశగా భార్య కమల కళ్ళతోటి వారించి ప్రాధేయపడింది కమలకు తెలుసు తన కివి ఎంతో ఇష్టమని తనకు మామూలుగా చపాతీలు, ఓగ్లాసుడు హార్లిక్సు పెట్టింది కమల కమల మట్టుకు ఇష్టంగా ఆవకాయ, కొత్తిమీర కారం, గోంగూర ఇంకా వేపుడు కూర వీటితో అన్నం తింటోంది పిల్లలుకూడా అవే కొంచెం కొంచెం తింటున్నారు రావ్‌కి గోంగూర, ఆవకాయ చూసేసరికి నోరూరింది కాని వెంటనే డాక్టరు మాటలు గుర్తొచ్చాయి కమల, రావ్‌కేసి జాలిగా చూసింది అవును తను అలాంటివేమీ తినకూడదు రావ్ విధి విచిత్రానికి బాధగా నవ్వుకున్నాడు అన్నీ అందుబాటులో ఉన్నప్పుడు ఏమీ తినకూడదు ఏమీ లేనప్పుడు నక నక ఆకలి పిల్లలు అన్నీ అందుబాటులో ఉన్నాయి కనుక అవి ఇష్టపడటం లేదు అందులో మారుతున్న కాలంలో, తమ ఇప్పటి స్థితిలో అలాంటి పచ్చళ్ళుకూడా తింటున్నామంటే వాళ్ళకి చిన్నతనమేమో రావ్ మనసు కొన్ని సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది

అవి తన చిన్నప్పటి రోజులు తండ్రి బ్రతక లేక బడిపంతులు గంపెడు పిల్లలు తనపై వాళ్ళందరూ అక్కలే తను అయిదోవాడు తన తరువాత ముగ్గురు ఉన్నారు తండ్రి చాలీ చాలని జీతంతో పదిమంది తినాలి అమ్మ తరచుగా గోంగూర పచ్చడే చేసేది ఎందుకంటే బజార్లో చవకగా అదే దొరికేది అయినా ఆ గోంగూర ఎప్పుడి కూడా అందరికీ సరిపడేదికాదు ఒక్కసారి ప్రసాదంలా వడ్డించేది అమ్మ మారడిగితే కసురుకునేది అన్నం కూడా సరిగ్గా పెట్టేది కాదు చాటుగా గుక్కెడునీరు కుక్కుకునేది అమ్మ భావాన్ని, భాషనీ తనలేతమనసు ఖచ్చితంగా చదివేది ఎక్కువగా రెట్టించకుండా లేచిపోయేవాడు కాని అక్కయ్యలు, తమ్ముళ్ళు గోలచేసేవారు తండ్రి నాలుగు వడ్డించేవాడు తండ్రి కష్టపడి తల తాకట్టు పెట్టి ముగ్గురు అక్కయ్యలకి పెళ్ళిళ్ళు చేశాడు కాని ఇంకా మిగిలిపోయారు

ఆరోజుల్లో కడగొట్టుది చిట్టికి పాలడబ్బాలు కొనలేక తండ్రి సతమతమయ్యేవాడు ఆ రోజు తనకి బాగా గుర్తు ఆనెల తండ్రి జీతం రాలేదు చిట్టికి పాలడబ్బా లేదు అయిపోయింది తల్లి దగ్గర పాలులేవు పాలవాడు డబ్బివ్వలేదని వాడుక మానేశాడు చిట్టి రాత్రి పగలు గుక్కపెట్టి రెండు రోజులు ఏడ్చింది అమ్మ పంచదార కలిపి ఆరారా నీళ్ళు పోసింది ఆ రోజంతా ఏడుస్తూనే ఉంది తల్లి చిట్టిని చావబాదింది తండ్రి శివమెత్తాడు ఆ రాత్రి చిట్టిని తను కాళ్ళమీదేసుకుని ఆడించాడు చిట్టి ఏడ్చిఏడ్చి నిద్రపోయింది మలురోజు చిట్టి మరి ఏడవలేదు అవి ఆకలి బాధలని, ఆ బాధలోనే చిట్టి ప్రాణాలు పోయాయని తన గుండెలమీద చెరగని ముద్రలు వేశాయి చిట్టి పోయినందుకు కొంచెంసేపు విచారించినా, ఒకరు తగ్గినందుకు అందరిలోనూ నిట్టూర్పుల విడుపే కనపడింది తండ్రి చిట్టినెత్తుకుని వెడుతూంటే తను కాకీ నిక్కరు బొడ్డుపైకి లాక్కుని వెనకగా వెళ్ళి చిట్టి కడసారిగా మట్టిలో కలిసిపోవడం చూశాడు ఆ దృశ్యం మరిచిపోగలడా?

అప్పుడప్పుడు తండ్రిఊళ్ళో వాళ్ళిచ్చిన పండో ఫలమో తెచ్చేవాడు ఒక పండు పది ముక్కలు చేసేసరికి అసలు తిన్నట్టే ఉండేది కాదు ఏదో కతికేవాడు కిళ్ళీ బడ్డీలకి వేలాడదీసిన అరటిపళ్ళకేసి ఆశగా చూసేవాడు చిన్నప్పటినుంచి తను మంచి మార్కులతో ప్యాసయ్యేవాడు బాగా చదివేవాడు అందరూ మెచ్చుకునేవారు భారతక్క చాటుమాటుగా తన వాటాలోవికూడా ఇచ్చి తినిపించేది

ష్వన్నుంచ భంతక్కక తనంటె ఎంతోఇష్టం ఎందుకో తెలియదు స్కూలు ఇంటర్వెల్ టైములో కలవారి గిరిధారి ఎస్ ఫ్రూట్‌లు, అయ్యరు హోటలులో టిఫిను తింటుంటే తను కేవలం అయ్యరు హోటలు పకోడీ, పెసరట్లనువాసన్ని మాత్రంపీల్చేవాడు అందరూ తనని వెక్కిరించేవారు పేదవాడని లంచ్ అవరులో పంపు నీళ్ళు తాగి కడుపు నింపుకునేవాడు స్కూలు ఆవరణలో గాంధీగారి బొమ్మ ఉండేది ఆ పాదాలకి నమస్కరించేవాడు దీనంగా

ఆ వయసులోనే వచ్చీరాని జ్ఞానంలో గవర్నమెంటు వారి పోస్టర్లు, ఎర్రత్రికోణం గుర్తులు కొంచెం కొంచెం అర్థమయ్యేవి ఒక పండు నలుగురు తినడానికి, పదిమంది తినడానికి ఎంత తేడా? గిరిధారి వాళ్ళ నాన్నకి అమ్మకి అతడొక్కడే సంతానం తండ్రిని మనసులోనే తిట్టుకునేవాడు తన కళ్ళముందు అమ్మ, అక్కయ్య తమ్ముళ్ళ దీనమైన ముఖాలు ఎప్పుడూ తిరుగుతూండేవి

కాలచక్రం అలా ఆగిపోలేదు తాను బి ఏ ఫస్టు క్లాసులో ప్యాసయ్యాడు రంగనాథంగారి మిల్లులో కుదిరాడు ప్రైవేటుగా ఎమ్ ఏ చదివాడు కాలేజీలో లెక్చెరరుగా జాయిన్ అయ్యాడు తరువాత కాలేజీలో పని చేస్తూనే డాక్టరేటు తీసుకున్నాడు మిల్లువదిలి కాలేజీలో ప్రవేశించేటప్పుడు ఇంకా ఇంకా పైకిరావాలని రంగనాథంగారు ఆప్యాయంగా దీవించారు అప్పుడే తండ్రి పోవడం జరిగింది నెల నెలా తన జీతంలో మిగిలిన డబ్బుతో, పి ఎఫ్ లోను జతచేసి భారతక్క పెళ్ళి చేశాడు భారతక్క వెడుతూ వెడుతూ తనని దీవించింది "తమ్ముడూ! నీది చాలా గొప్ప మనసురా చిన్నవాడి వయినా చేతులెత్తి నమస్కరించాలి తమ్ముడివయినా బాధ్యతగా నా పెళ్ళి గురించి ఎంతో తాపత్రయ పడ్డావు భగవంతుడు నిన్ను ఆదరిస్తాడురా నా తండ్రీ!" అని "అదేమిటే అక్కా అలా అంటావ్" అని తను కాళ్ళకి నమస్కరించాడు భారతక్క గడ్డం పట్టుకుని హత్తుకుంది

ఆ దీవెనలే ఫలించాయి తను కనులని చేపట్టాడు ఇప్పుడు యూనివర్సిటీలో రీడరుగా పని చేస్తున్నాడు నేడోరేపో ప్రొఫెసరు కాబోతున్నాడు తమ్ముళ్ళని పైకి తెచ్చాడు తల్లి తనతోనే ఉంది జీవితంలో ఎంతో పైకి వచ్చాడు పెద్ద కుటుంబంలోని సాధక బాధకాలు క్షుణ్ణంగా తెలిశాయి అందుకనే రఘు, రమల తర్వాత ఆపరేషను చేయించుకున్నాడు కుటుంబ సంక్షేమ పథకాన్ని త్రికరణ శుద్ధిగా నమ్మాడు కాని ఒకజబ్బు తరువాత మరొకటి తనకి సంక్రమించాయి ముందుగ అపెండిసైటిసు నొప్పి రెండుసార్లువచ్చి తగ్గింది డాక్టరు ఆకుకూరలు, పీచుగల పదార్థాలు, వేపుళ్ళు తినొద్దన్నాడు తరువాత గేస్ట్రిక్‌ట్రబుల్‌వచ్చింది టీ, కాఫీ, పచ్చళ్ళు, కారం, పులుపు డాక్టరు మానేయమన్నాడు మెల్లిమెల్లిగా తన కిష్టమైన ఆవకాయ, గోంగూర, ఫిల్టరు కాఫీ వీటికి దూరమయ్యాడు తరువాత షుగరు కంప్లైంటు, బ్లడ్ ప్రెషరు వచ్చాయి పంచదార, అన్నం, పొటాటో ఇవన్నీ తగ్గించేశాడు ఇలా ఒక్కటొక్కటేరావడం, ఒక్కొక్కదానికి దూరమవడం జరిగింది ఎప్పుడేనా డాక్టరు మాటల్ని పెడచెవిని పెట్టి ఏ గోంగూరైనా తింటే మలురోజు ఫలితం అనుభవించేవాడు వాటిని తినాలని ఎంత కోరికగా ఉన్నా బలవంతంగా అణచుకున్నాడు

రావ్ వర్తమానంలోకి వచ్చాడు పిల్లలు ఆవకాయ, గోంగూర తిననని మారాం చేస్తున్నారు వాటిరుచి ఎలా చెప్తే వీళ్ళకి అర్థమవుతుంది? ఎద్దుకేం తెలుసు అటుకుల రుచి అన్నట్టు అప్స్టార్టు ఉంటే, అట్టడుగు విలువలు తెలియవు ఆవకాయ, గోంగూర, కొత్తిమీర కారం రావ్‌ని వెక్కిరిస్తున్నాయి నువ్వు నన్ను ముట్టుకోలేవులే అన్నట్టు తనుఇప్పుడు అన్నీ కొనగలడు, కాని అన్నీ తినలేడు రావ్ భారంగా డైనింగు టేబుల్ దగ్గర నుంచి లేచాడు


ఆంధ్రపత్రిక
దిన పత్రికలో
* మన సినిమాలు
* ప్రేక్షకుల తీర్పు
శీర్షికలు
చూస్తున్నారా?






100% పాలియెస్టర్, పాలియెస్టర్ బ్లెండ్ మరియు శ్రేష్ఠమైన ప్రత్తి గుడ్డలు.

రవి: వివేకవంతుడు, తెలివిగలవాడు.
తన ప్రథమ ఉద్యోగంతో పులకాంగితుడైన వాడు.
"నా మొదటి జీతంతో ఏమి చేసేనో ఊహించగలరా?" అన్నాడు. చూడనట్టుగా నటిస్తూ "మాకేమీ తెలియదే" అన్నాము పరిహాసంగా. క్షణ మాత్రం నిరాశతో కూడిన నిశ్శబ్దం. ఆ వెంటనే "ఆహా! మీరు చూసేదారు. ఈ ప్రతిభావంతమైన పాలియెస్టర్ షర్టింగు... నాకెంతో నచ్చింది - నా తెలుసు కూడా!" అన్నాడు సగర్వంగా.

ఎంటైస్ - షర్టింగులు, సూటింగులు, చీరెలు.

నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ (తమిళనాడు మరియు పాండిచెరి) లి.
భారత సర్కారువారి ఒక ఉద్యోగ సంస్థ
10/64 సోమసుందరం మిల్లు రోడు, కోయంబత్తూరు-641 000

ఇండెంటింగ్ ఏజెంట్లు: (ఆంధ్ర ప్రదేశ్-ఉత్తరం) బాలాజీ ట్రేడింగ్ కంపెనీ, 2-2-4 పాన్ బజారు, సికిందరాబాదు 3.
(ఆంధ్ర ప్రదేశ్-కోస్టల్) సంగం టెక్స్‌టైల్స్ ఏజెన్సీస్, 230-డి.బి. రోడు, ఆర్ ఎస్ పురం, కోయంబత్తూరు 12.